అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 25, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :17 | పేజీలు :05

పోడు డీల్ పై
# సర్కార్ సీరియస్


- అటవీశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన మంత్రులు
- డబ్బుల డీల్ ఆరోపణలపై ఆరా
- అటవీ శాఖలో చర్చనీయమైన ఆజాంనగర్ ఘటన



– వివరాలు 6వ పేజీలో ..

# ఢిల్లీకి రేవంత్

- రేపు ప్రధానితో భేటీ !
- కాంగ్రెస్ అగ్రనేతలనూ కలవనున్న ముఖ్యమంత్రి
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించే అవకాశం



2



ఒక సర్వే నెంబర్ లోని పట్టా భూమిలో గల టేకు చెట్ల కటింగ్ కు అనుమతులు సృష్టి

- ఇతర సర్వే నంబర్లలోని పట్టా భూముల్లో ఉన్న టేకు చెట్ల కటింగ్, అక్రమ రవాణా
- ఈ క్రమంలో ములుకనూరులోని ఒకరి భూమిలో ఉన్న టేకు చెట్ల కటింగ్ కు నెంబర్లు
- ఈ వ్యవహారంలో క్షేత్రస్థాయిలోని ఓ అటవీ అధికారి హెల్ప్
- భూమి యజమాని గుర్తించి అక్రమార్కులపై ఎఫ్ఆర్వోకు ఫిర్యాదు
- చర్చనీయమైన పట్టా భూముల్లోని టేకు చెట్ల అక్రమ కటింగ్, రవాణా దందా

వివరాలు 2వ పేజీలో

# టేకు చెట్ల కటింగ్ చీటింగ్!

పట్టా భూముల్లోని టేకు చెట్ల కటింగ్ లో చీటింగ్ జరుగుతుంది. అక్రమార్కుల కొందరు పట్టా భూముల్లోని టేకు చెట్లను కట్ చేయటం, రవాణా చేయటంలో ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. తహసిల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్, అటవీ శాఖ నుంచి అనుమతులను పొందకుండానే పట్టా భూముల్లోని టేకు చెట్లను కట్ చేసి వివిధ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలంగా ఉన్న పట్టాదారుల సర్వే నెంబర్లలోని భూముల్లో టేకు చెట్లు ఉన్నట్లు, వాటి కటింగ్ కు తహసిల్దార్ ఓనర్ షిప్ సర్టిఫికెట్, అటవీ శాఖ జిల్లా అధికారి (డీఎఫ్ వో) అనుమతులు జారీ చేసినట్లు పత్రాలను సృష్టించి ఇతర సర్వే నంబర్లలోని పట్టా భూముల్లో ఉన్న టేకు చెట్లను కట్ చేసి అమ్ముతున్నట్లు కూడా తెలిసింది. అటవీ శాఖలో క్షేత్రస్థాయి విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారుల హెల్ప్ తోనే అక్రమార్కులు ఈ దందా సాగిస్తున్నట్లు సమాచారం. వీరిలో కొందరు సామిల్స్ నిర్వాహకులతో పాటు కలప స్మగ్లర్లు ఉంటున్నట్లు తెలిసింది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా అక్రమార్కులు పెద్ద మొత్తంలో డబ్బు గడిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో టేకు చెట్లు కలిగి ఉన్న పట్టా భూముల యజమానులూ కొందరు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిసింది.

— అక్షరదర్బార్, హనుమకొండ

# ముగిసిన ఎమ్మెల్సీ ప్రచారం

- మూతబడిన మద్యం దుకాణాలు
- 27న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- మార్చి 3న ఫలితాలు..
- ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం..

5



## మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

- భక్తుల కోసం అధికారుల ఏర్పాట్లు
- ఉదయం నుంచే రుద్రాభిషేకాలు, కుంకుమ పూజాలు

– వివరాలు 5వ పేజీలో ..

# అయినవాళ్లే.. అంతం చేస్తున్నారు

సంచలనం రేపుతున్న వరుస ఘటనలు

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను కడతేర్చేందుకు స్కెచ్ వేసిన భార్య.. ఆలి మృతదేహాన్ని ముక్కలుగా నరికి కుక్కర్లో ఉడికించిన భర్త.. పట్టపగలే నడిరోడ్డుపై కన్నతండ్రిని కత్తితో పొడిచిన కొడుకు.. ఆస్తి పంచి ఇవ్వడంలేదని తాతను నరికిన మనవడు.. ఐదు గుంటల భూమి కోసం అన్నను హత్యచేసిన తమ్ముడు, మరదలు.. వంద గజాల స్థలం కోసం సోదరుడిని మట్టుబెట్టిన చెల్లెల్లు.. సోదరి నగల కోసం తల్లిదండ్రుల ఇంట్లోనే చోరీకి పథకం రచించిన అన్న.. మాయమైపోతున్న మానవ సంబంధాలకు మచ్చు తునకలీ ఘటనలు. ఇటీవల జిల్లాలో, రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు భయం పుట్టిస్తున్నాయి. ఆస్తి తగాదాలు, భూవివాదాలు, వివాహేతర సంబంధాలతోపాటు చిన్నచిన్న గొడవలతో అయినవాళ్లే అంత మొందిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

—అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- భూవివాదాలు, ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలతో పెరుగుతున్న హత్యలు
- వరంగల్లో యువ వైద్యుడిపై హత్యాయత్నానికి భార్యే సూత్రధారి !
- అక్క నగల కోసమే హుజురాబాదులో భారీ చోరీ
- తాగి వేధిస్తున్నాడంటూ పున్నేలులో తండ్రిని చంపిన కొడుకు



2

పున్నేలులో హత్యకు గురైన ఆటోడ్రైవర్

మంగళవారం
25.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# ఢిల్లీకి రేవంత్

- రేపు ప్రధాని మోడీతో భేటీ !
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించే అవకాశం



అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు. రేపు ప్రధాని నరేంద్రమోడీతో భేటీ కానున్నారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానితో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే పెండింగ్ ప్రాజెక్టులు, మూసీ, మెట్రో, ట్రిబుల్ ఆర్ నిధులపై చర్చించనున్నారు. అదేవిధంగా కొంత మంది కేంద్ర మంత్రుల్ని కూడా కలిసి రాష్ట్రానికి రావాల్సిన పనులపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఆయన కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలను కూడా కలిసే అవకాశం ఉంది. పార్టీ అంతర్గత విషయాలపై చర్చించే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. అనంతరం ఢిల్లీ నుంచి కుంభమేళాకు వెళ్తారని సమాచారం.



# గోగుల జయశ్రీకి ప్రముఖుల నివాళి..

అక్షర దర్బార్, నర్సంపేట: బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి, అధికార ప్రతినిధి గోగుల రాణిరుద్రమరెడ్డి తల్లి గోగుల జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, మంగళవారం జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ హుస్సేన్ నాయక్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, పలువురు బీజేపీ నాయకులు జయశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాణి రుద్రమదేవి, గోగుల ప్రతాపరెడ్డి, డాక్టర్ గౌతమి రెడ్డిని వారు పరామర్శించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తను ఎన్నుకోవాలి

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



అక్షర దర్బార్,తొర్రూరు : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు విద్యావేత్తను ఎన్నుకోవాలని నేషనల్ హ్యూమాన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో మంచి విద్యావేత్తను ఎన్నుకున్నప్పుడు మాత్రమే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించిన వారవుతారని గుర్తు చేశారు.

# టేకు చెట్ల కటింగ్ చీటింగ్!

- ఒక సర్వే నెంబర్ లోని పట్టా భూమిలో గల టేకు చెట్ల కటింగ్ కు అనుమతులు సృష్టి
- ఇతర సర్వే నంబర్లలోని పట్టా భూముల్లో ఉన్న టేకు చెట్ల కటింగ్, అక్రమ రవాణా
- ఈ క్రమంలో ములుకనూరులోని ఒకరి భూమిలో ఉన్న టేకు చెట్ల కటింగ్ కు నెంబర్లు
- ఈ వ్యవహారంలో క్షేత్రస్థాయిలోని ఓ అటవీ అధికారి హెల్ప్
- భూమి యజమాని గుర్తించి అక్రమార్కులపై ఎఫ్ఆర్వోకు ఫిర్యాదు
- చర్చనీయమైన పట్టా భూముల్లోని టేకు చెట్ల అక్రమ కటింగ్, రవాణా దందా



అక్షరదర్బార్, హనుమకొండ : పట్టా భూముల్లోని టేకు చెట్ల కటింగ్ లో చీటింగ్ జరుగుతుంది. అక్రమార్కుల కొందరు పట్టా భూముల్లోని టేకు చెట్లను కట్ చేయటం, రవాణా చేయటంలో ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. తహసిల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్, అటవీ శాఖ నుంచి అనుమతులను పొందకుండానే పట్టా భూముల్లోని టేకు చెట్లను కట్ చేసి వివిధ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ క్రమంలో తమకు అనుకూలంగా ఉన్న పట్టాదారుల సర్వే నెంబర్లలోని భూముల్లో టేకు చెట్లు ఉన్నట్లు, వాటి కటింగ్ కు తహసిల్దార్ ఓనర్ షిప్ సర్టిఫికెట్, అటవీ శాఖ జిల్లా అధికారి (డీఎఫ్ వో) అనుమతులు జారీ చేసినట్లు పత్రాలను సృష్టించి ఇతర సర్వే నంబర్లలోని పట్టా భూముల్లో ఉన్న టేకు చెట్లను కట్ చేసి అమ్ముతున్నట్లు కూడా తెలిసింది. అటవీ శాఖలో క్షేత్రస్థాయి విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారుల హెల్ప్ తోనే అక్రమార్కులు ఈ దందా సాగిస్తున్నట్లు సమాచారం. వీరిలో కొందరు సామిల్స్ నిర్వాహకులతో పాటు కలప స్మగ్లర్లు ఉంటున్నట్లు తెలిసింది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా అక్రమార్కులు పెద్ద మొత్తంలో డబ్బు గడిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో టేకు చెట్లు కలిగి ఉన్న పట్టా భూముల యజమానులూ కొందరు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిసింది.

### - ప్రభుత్వ నిబంధనలు ఇవి

పట్టా భూముల యజమానులు చాలామంది తమ భూముల్లో టేకు మొక్కలను నాటి పెంచుతున్నారు. చెట్లు వృద్ధి చెందిన తర్వాత వీటిని కట్ చేసి రవాణా చేసేందుకు సదరు పట్టా భూముల యజమానులు ప్రభుత్వం నుంచి అనుమతులను పొందాల్సి ఉంది. నిబంధనల ప్రకారం మొదట తన పట్టాభూమిలో టేకు చెట్లు ఉన్నట్లు సంఖ్యతో సహా స్థానిక తహసిల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఆ తర్వాత ఈ సర్టిఫికెట్ తో తన పట్టా భూమిలో ఉన్న టేకు చెట్ల కటింగ్ కోసం స్థానిక డీఎఫ్ఓకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి. తర్వాత క్షేత్ర స్థాయిలోని అటవీశాఖ సెక్షన్ అధికారి, ఫారెస్ట్ రేంజ్ అధికారి (ఎఫ్ఆర్ఓ) దరఖాస్తుదారుడు పేర్కొన్న సర్వేనెంబర్లలోని పట్టా భూములను సందర్శించి టేకు చెట్లను పరిశీలించి డీఎఫ్ఓకు నివేదికను పంపిస్తారు. డీఎఫ్ఓ ఆమోదముద్ర పడగానే భూమి యజమాని కటింగ్ చేయాల్సి ఉన్న టేకు చెట్లలో ఒక్కో చెట్టుకు రూ.500 చొప్పున అటవీ శాఖకు అమోంట్ పే చేస్తారు. అనంతరం సెక్షన్ అధికారి, ఎఫ్ఆర్ఓ దరఖాస్తుదారు భూమిలోని టేకు చెట్లకు నెంబర్లు వేస్తారు. అప్పుడు భూమి యజమాని టేకు చెట్లను కట్ చేసుకోవచ్చు. కటింగ్ చేసిన టేకు చెట్లను ఎక్కడికి తీసుకెళ్లాలన్నా అటవీ శాఖ నుంచి ట్రాన్స్ పోర్ట్ అనుమతి పొందాల్సి ఉంది. అయితే అక్రమార్కులు కొందరు అటవీ శాఖలోని కొందరు అధికారుల సహకారంతో ఈ నిబంధనలకు పాతరేస్తున్నారు.

### - ములకనూరులో...

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు గ్రామం వద్ద రైతు అల్గిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి తన పట్టాభూమిలో టేకు చెట్లను పెంచారు. కొద్దిరోజులు క్రితం క్షేత్రస్థాయిలోని అటవీ శాఖ అధికారి ఒకరు ఆయన పట్టా భూములోని టేకు చెట్లకు నెంబర్లు వేశారు. సమాచారం తెలియగానే సతీష్ కుమార్ రెడ్డి సోమవారం స్థానిక ఎఫ్ఆర్ఓ కు ఫిర్యాదు చేశారు. తన పేర, భార్య, కొడుకు పేర మూలకనూరు గ్రామం వద్ద మూడు సర్వే నెంబర్లలో గల పట్టా భూమిలో 100 టేకు చెట్లు ఉన్నాయని, వీటిలో చాలా చెట్లకు అక్రమంగా నెంబర్లు వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్య తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఆ తర్వాత సతీష్ కుమార్ రెడ్డి ఆరా తీయగా పక్కన ఉన్న ఓ సర్వే నెంబర్ లోని పట్టా భూమిలో టేకు చెట్లు ఉన్నాయని, 50 టేకు చెట్ల కటింగ్ కు స్థానిక తహసిల్దార్ నుంచి ఓనర్ షిప్ సర్టిఫికెట్ ను అక్రమార్కులు కొందరు పొందారని తేలినట్లు సమాచారం. అయినా డీఎఫ్ఓ నుంచి కటింగ్ కు అనుమతి లాంటివేమీ లేకుండానే సతీష్ కుమార్ రెడ్డి పట్టా భూమిలోని టేకు చెట్లకు క్షేత్రస్థాయిలోని ఒక అటవీ అధికారి నెంబర్లు వేయటం చర్చనీయమైంది. ఈ వ్యవహారంలో సదరు అటవీ అధికారి సహకారం, ఓ సామిల్ యజమాని, లీజుదారుడి పాత్ర ఉందని, వీరు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి తదితర మండలాల్లో ఇలాగే అక్రమ దందా నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. ఇది మచ్చుకు మాత్రమే. వరంగల్ మహానగరం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఇలాగే అక్రమ బాగోతం జోరుగా సాగుతున్నట్లు తెలిసింది. అయితే ములకనూరు రైతు ఫిర్యాదుపై అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్య తీసుకుంటారనేది వేచి చూడాలి.

రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

# వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దు

## భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్ ను పరిశీలిస్తున్న కలెక్టర్

# నైనగుహల్లో శివరాత్రి వేడుకలు

## ఆహ్వానం పలుకుతున్న ఆలయ కమిటీ



అక్షర దర్బార్ మల్హర్ : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలో కొయ్యూరు పీవీనగర్, అడవీసోమనపల్లి వంతెన సమీప అటవీ ప్రాతంలోని నైనగుహల రామలింగేశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ప్రభుత్వ కార్యాలయాల్లో, ఏఎమ్మార్ కంపెనీ, కొయ్యుర్ పోలీస్ స్టేషన్, ప్రజాప్రతినిధులకు, నాయకులకు నిర్వాహకులు అందించారు. బుధవారం ఉదయం సుప్రభాత సేవ, అఖండజ్యోతి ఉదయం 8 గంటలకు మాహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం 12.30 గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు.



## ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

- టీయూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్
- సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులతో విన్నపం

అక్షర దర్బార్ మల్హర్ : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య ఆధ్వర్యంలో టియూఎఫ్ ఫోరం నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డులను పోస్టు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తలపెట్టిన పోస్టు కార్డుల ఉద్యమంలో భాగంగా నాయకులు తాడిచెర్ల పోస్టుపీస్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడాతూ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫింఛన్ ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కెటాయించాలని ఉచిత బస్సు, ట్రైన్ పాసులివ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, నాయకులు కోండ్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, ఆకుల సదానందం, గట్టయ్య, జునగరి పద్మ, ముద్దుల విజయ, కుర్రి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న లక్ష రేషన్ కార్డులు

- ఒక్కరోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు
- హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబ్ నగర్ జిల్లాల్లో డిస్ట్రిబ్యూషన్
- మార్చి 8 తర్వాత మిగిలిన ప్రాంతాల్లో పంపిణీ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజల ఎదురు చూపులు ఫలించనున్నాయి. మార్చి 1న హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. మార్చి 1వ తేదీన ఒకేసారి లక్ష కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేయనుంది. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో ఇరవై రెండు వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, హైదరాబాద్ నగరంలో 285 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు సమాచారం. రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ) జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రస్తుతానికి ఈ మూడు (హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ) జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి సర్కార్ సిద్ధమైంది.

### 8 తర్వాత మిగతా జిల్లాల్లో ..

మార్చి 8 తరవాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కాగా.. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వక




సంవత్సరాలు గడుస్తున్నాయి. తెలంగాణలో 2014 నుంచి కొత్త కార్డులు జారీ చేయలేదు. ఈక్రమంలో లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. ఈ పది సంవత్సరాలలో పెళ్లి చేసుకొని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇది వరకే ప్రజాపాలన, గ్రామసభల్లో అప్లికేషన్లు పెట్టుకోగా, ఇటీవల మీసేవ కేంద్రాల ద్వారా కూడా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

## సరోత్తంరెడ్డిని గెలిపించాలి

- పథకాలలో బీజేపీ నేతల ప్రచారం

అక్షరదర్బార్, పరకాల: నల్గొండ– వరంగల్– ఖమ్మం నియోజకవర్గం నుంచి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పరకాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ టీచర్లను కోరారు. సరోత్తంరెడ్డి గెలుపు కోసం మంగళవారం పరకాల పట్టణంలో బీజేపీ నేతలతో కలిసి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీచర్ల సమస్యల పరిష్కారం కోసం సరోత్తంరెడ్డిని గెలిపించాలని అన్నారు. బీజేపీ నేతలు బాసాని సోమరాజు, సంగ పురుషోత్తం తదితరులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.




పరకాలలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



మహిళ వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

## మతిస్థిమితంలేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మతిస్థిమితం లేని మహిళను చేరదీసి ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సఖి సెంటర్ సీఏ గాయత్రి తెలిపారు. ఆమె వివరాల ప్రకారం.. కొయ్యూరు మండలం కొండంపేట గ్రామ పరిధిలో మతిస్థిమితం లేని ఓ మహిళ ఉన్నట్లు మహిళా హెల్ప్ లైన్ 181 కి సమాచారం వచ్చినట్లు ఆమె తెలిపారు. వెంటనే మహాదేవపూర్ సీడీపీఓ రాధిక, సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్ వాడీ టీచర్ కళ్యాణి సహకారంతో బాధిత మహిళను సఖి సెంటర్ తీసుకువచ్చినట్లు తెలిపారు. అక్కడ బాధితురాలి యోగ క్షేమాలను చూసుకుంటూ ఆమె ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.. బాధిత మహిళ పేరు పులి సంధ్యారాణి (36) తండ్రి అంకూస్ కాటారం గ్రామమని చెప్పడంతో కాటారం ఎస్సై అభినవ్ సహకారంతో మంగళవారం ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సఖి సెంటర్ సీఏ గాయత్రి తెలిపారు. కార్యక్రమంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ సరిత, మల్టీపర్పస్ సుమలత పాల్గొన్నారు.



డ్రైనేజీలో పడేసిన చికెన్ వ్యర్థాలు

## ఎమ్మెల్యేకు రేవూరికి పెండ్లి పత్రిక అందజేత

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమా రఘుపతి గౌడ్ తనయుడు ఎన్ఎస్ యూఐ జాతీయ కోఆర్డినేటర్ అభినయ్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి పెండ్లి శుభలేఖ అందజేశారు.



# డ్రైనేజీ కాలువలో కోళ్ల వ్యర్థాలు

- వెదజల్లుతున్న దుర్వాసన
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని అమ్మాపురం గ్రామంలో 12వ వార్డు ఏడుకొండలు (షాపు ముందు) డ్రైనేజీ కాలువలో కోళ్ల వ్యర్థాలను పడవేయడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి కనీసం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలో కోళ్ల వ్యర్థాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బ్రహ్మోత్సవాలకు హాజరుకండి

అక్షర దర్బార్, మహబూబాబాద్ : కురవి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి మంగళవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న మహా శివరాత్రి వేడుకలకు అతిథులుగా హాజరు కావాలని ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ని కోరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.



మంగళవారం
25.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# ముస్లిం మైనార్టీలపై కాంగ్రెస్ చిన్న చూపు..

- మాజీ కో ఆప్షన్ సభ్యురాలు ముఫీనా ఫాతిమా హమీద్.



అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతున్న ఇప్పటివరకు మైనార్టీ మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరం అని పరకాల మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్ విమర్శించారు . వారు మాట్లాడుతూ మైనార్టీ డిక్లరేషన్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి నెలకొందని, షాదీ ముబారక్ చెక్కులు సకాలంలో అందక పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కాబోతున్నా ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదని, ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహించలేదు. ఎన్నికల వేళ ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు.



# రోగులకు ఇబ్బంది కలుగొద్దు : కలెక్టర్

అక్షర దర్బార్, మహబూబాబాద్: పట్టణంలో ఏరియా హాస్పటల్ ను కలెక్టర్ మంగళవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రోగులకు ఇబ్బంది కలిగించొద్దని, డ్యూటీ డాక్టర్లు సమయపా లన పాటించాలని సూచించారు.

# ఆత్మకూరులో తాగునీటి ఎద్దడి

- ఇబ్బంది పడుతున్న మహిళలు
- పట్టించుకోని అధికారులు



అక్షర దర్బార్, ఆత్మకూర్ : వేసవికాలం మొదలుకా కముందే ఆత్మకూరు మండల కేంద్రంలో తాగునీటి ఎద్దడి నెలకొ న్నది. బీసీ కాలనీ, మోడల్ కాలనీలో గత నెల రోజులుగా తాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. నెల రోజులుగా పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కప్పురం బావిలో తగినంత నీరు ఉన్నా కూడా తమకు నీరు సరఫరా కావడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీకి తాగునీటిని సరఫరా చేయాలని లేకుంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు.



# అయినవాళ్లే.. అంతం చేస్తున్నరు..

- భూవివాదాలు, ఆస్తి త గాదాలు, వివాహేతర సంబంధాలతో పెరుగుతున్న హత్యలు
- సంచలనం సృష్టిస్తున్న వరుస ఘటనలు
- వరంగల్లో యువ వైద్యుడిపై హత్యాయత్నానికి భార్యే సూత్రదారి !
- అక్క నగల కోసమే హుజురాబాదులో భారీ చోరీ !
- తాగి వేధిస్తున్నాడంటూ పున్నేలులో తండ్రిని చంపిన కొడుకు



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను కడతేర్చేందుకు స్కెచ్ వేసిన భార్య.. ఆలి మృతదేహాన్ని ముక్కలుగా నరికి కుక్కర్లో ఉడి కించిన భర్త.. పట్టపగలే నడిరోడ్డుపై కన్నతండ్రిని కత్తితో పొడిచిన కొడుకు.. ఆస్తి పంచి ఇవ్వడంలేదని తాతను నరి కిన మనవడు.. ఐదు గుంటల భూమి కోసం అన్నను హత్యచేసిన తమ్ముడు, మరదలు.. వంద గజాల స్థలం కోసం సోదరుడిని మట్టుబెట్టిన చెల్లెల్లు.. సోదరి నగల కోసం తల్లిదండ్రుల ఇంట్లోనే చోరీకి పథకం రచించిన అన్న.. మాయమైపోతున్న మానవ సంబంధాలకు మచ్చు తునకలీ ఘటనలు. ఇటీవల జిల్లాలో, రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు భయం పుట్టిస్తున్నాయి. ఆస్తి తగాదాలు, భూవివాదాలు, వివాహేతర సంబంధాలతోపాటు చిన్నచిన్న గొడవలతో అయినవాళ్లే అంత మొందిస్తుండటం ఆందోళన కలిగి స్తోంది.

## భర్త హత్యకు స్కెచ్..

వరంగల్‌లో ఈనెల 20వ తేదీ రాత్రి యువ వైద్యుడు డాక్టర్ సుమంత్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కట్టుకున్న భార్యే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం నడుపుతూ సుమంత్ రెడ్డి మర్డర్ కోసం ప్లాన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నట్లు తెలుస్తోంది. కేసును విచారిస్తున్న పోలీసులే పూర్వాపరాలు తెలిసి అవాక్కైనట్లు సమాచారం. సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియా తేన ప్రియుడు సామ్యూల్‌తో కలిసి భర్తను చంపేసేందుకు స్కెచ్ వేయగా, దీనికి ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహకరించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. నిందితులను పోలీసులు బెంగుళూ రులో అరెస్ట్ చేసినట్లు సమాచారం. పోలీసుల విచారణలో నేరం అంగీకరించడంతో అసలు నిందితురాలిని హైదరా బాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. నేడో, రేపో అరెస్ట్ వివరాలు తెలిపే అవకాశం ఉంది. ప్రస్తుతం వైద్యుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## అక్క నగల కోసం పథకం..

కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని ప్రతాపవాడలో ఆదివారం జరిగిన దొంగతనం కేసులో పోలీసులు నింది తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి దుండగులు 70 తులాల బంగారం, ఏడు లక్షల నగదు దోచుకెళ్ళిన విషయం తెలిసిందే. రాఘవరెడ్డి పెద్ద కుమారుడు ప్రతాప నాగరాజు మరి కొందరితో కలిసి చోరీ చేసినట్లు నిర్ధారిం చినట్లు సమాచారం. అమెరికా వెళ్లి వచ్చిన తన అక్క వద్ద ఉన్న బంగారం, నగదు దోచుకోవడానికే నాగరాజు ఈ చోరీకి పక్కా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. నిందితులు మొదట రాఘవరెడ్డిని హత్య చేయాలని భావించినప్పటికీ కుదరకపోవడంతో దొంగతనం చేసి వెళ్లినట్లు సమాచారం. ఇవాళో.. రేపో నిందితులను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## వంద గజాల స్థలం కోసం చెల్లెల్లు..

వంద గజాల స్థలం కోసం అన్నపై కర్రలతో దాడి చేసి హతమార్చారు ఇద్దరు చెల్లెళ్లు. ఈ ఘటన ఈనెల 22న జగిత్యాల జిల్లాలో జరిగింది. జిల్లా కేంద్రంలోని పోచమ్మ వాడకు బసవయ్య–లక్ష్మి దంపతులకు ఇల్లుతో పాటు పోచ మ్మవాడలో వంద గజాల స్థలం ఉంది. వరలక్ష్మి, శారద తమకు ఆ స్థలాన్ని రాసి ఇవ్వాలని కోరుతూ తండ్రి, సోదరుడు శ్రీనివాస్‌ను అడిగారు. వారు ఒప్పుకోకపోవ డంతో కొన్ని ఏళ్ల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ఆదివారం వరలక్ష్మి, శారద స్థలం కోసం శ్రీనివాస్‌తో వాగ్వాదానికి దిగారు. ఇద్దరు కలిసి కర్రతో తలపై దాడిచేశారు. అపస్మా రక స్థితిలోకి వెళ్లిన శ్రీనివాస్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.



## ఇటీవల ఘటనలు

- తాగొచ్చి వేధిస్తున్నాడని ఆటోడ్రైవర్ భాస్కర్‌ను కొడుకు కొత్తితో పొడిచాడు. తీవ్ర గాయాలు కాగా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. ఈ ఘటన ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో ఇవాళ చోటుచేసుకుంది. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.
- ఆస్తి పంచి ఇవ్వడం లేదని తాత వెలమాటి చంద్రశేఖర జనార్ధన్‌రావు (86)ను సొంత మనవడే కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. అడ్డుకోబోయిన తల్లిని కూడా పొడిచాడు. ఈ సంఘటన ఈనెల 8న హైదరాబాద్ బేగంపేటలో చోటుచేసుకుంది.
- నిత్యం మద్యం సేవించి కుటుంబ సభ్యులను వేధిస్తున్న తండ్రి అరెల్లి మొగిలి (45)ని కన్న కొడుకే హత్య చేశాడు. ఈ ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 22న చోటుచేసుకుంది. తండ్రీ కొడుకులు లాలాపేటల్లోని ప్యాకర్స్, మూవర్స్‌లో పని చేస్తున్నారు.
- భార్యతో గొడవపడిన భర్త క్షణికావేశంలో ఆమెను కిరాతకంగా హత్య చేశాడు. మృతదేహాన్ని ముక్కలుగా నరికేసి కుక్కర్లో ఉడికించాడు. ఎముకలను రోట్లో వేసి పొడిగా చేసి సమీపంలోని చెరువులో విసిరేశాడు. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కిరాతకం జనవరి 23న చోటుచేసుకుంది.
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ కొంగర నాగమణి (27) గత డిసెంబర్ 2న దారుణ హత్యకు గురయ్యారు. స్కూటీపై డ్యూటీకి వెళుతున్న ఆమెను వెనుక నుంచి కారుతో ఢీకొట్టి కత్తితో నరికి చంపాడు సొంత తమ్ముడు. కుటుంబ తగాదాలు, ఆస్తిగొడవలే ఘటనకు కారణం.
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీలో వివాహితను హత్య చేసి కుటుంబ సభ్యులు ఇంటి ఆవరణలో గోతిలో పాతిపెట్టిన ఘటన జనవరి 16న చోటుచేసుకుంది. నిందితులైన భర్త, అత్తామామ, ఆడపడుచు, ఆమె భర్తను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.
- ఐదు గుంటల భూమి కోసం సొంత అన్న మారపాక సారయ్య (50)ను అతడి తమ్ముడు, మరో తమ్ముడి భార్య కలిసి పట్టపగలే దారుణంగా నరికి చంపిన ఘటన డిసెంబరు 14న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో దేవరాంపల్లి గ్రామంలో జరిగింది.
- డిసెంబర్ 21న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామంలో మైదం సంతోష(55)ను ఆమె భర్త మైదం కొమరయ్య ఇంట్లోనే ఉరివేసి చంపేశాడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.
- అనుమానంతో కట్టుకున్న భర్త భార్య అనూష (30)కు ఉరివేసి హత్య చేశాడు. ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో డిసెంబర్ 2న చోటుచేసుకుంది.
- గీసుకొండ మండలం శాయంపేట హవేలీకి చెందిన కోటగిరి సునీల్ (36)ను భార్య కూతురు కలిసి నవంబర్ 30న హత్య చేశారు. కుమార్తె ఓ యువకుడిని ప్రేమిస్తున్నట్లు తెలియడంతో సునీల్ భార్యను, యువతని మందలించాడు. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో సునీల్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు.

# ముగిసిన ప్రచారం

- మూతబడిన మద్యం దుకాణాలు
- 27న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- మార్చి 3న ఫలితాలు..
- ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం..

అక్షరదర్బార్, వరంగల్: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలతోపాటు ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఈనెల 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. వచ్చే నెల 3న కౌంటింగ్ జరగనుంది. పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ నేపథ్యంలో ఉమ్మడి ఏడు జిల్లాల్లోనూ మద్యం దుకాణాలు ఇవాళ సాయంత్రం మూతపడ్డాయి. కల్లు కాంపౌండ్స్, బార్ అండ్ రెస్టారెంట్లు కూడా క్లోజ్ అయ్యాయి. రాచకొండ, సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాల్లో కూడా ఈ నిర్ణయం అమల్లో ఉండనుంది.



**వరంగల్ జిల్లాలో అత్యధికం**

వరంగల్-నల్గొండ-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో 12 జిల్లాల్లో మొత్తం 24, 905 ఓటర్లు ఉన్నారు. పురుషులు 14, 940 మంది, స్త్రీలు 9, 960 మంది ఉన్నారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి అత్యధికంగా 10,797 మంది ఓటర్లు ఉన్నారు. రెండో స్థానంలో ఉమ్మడి నల్గొండ, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి వరంగల్‌లో 72, ఉమ్మడి నల్గొండలో 77, ఉమ్మడి ఖమ్మంలో 47, సిద్దిపేటలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**ప్రధాన పోటీదారులు..**

టీచర్ ఎమ్మెల్సీ స్థానం కోసం 22 మంది నామినేషన్లు వేయగా ముగ్గురు ఉపసంహరించుకోగా 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బీజేపీ నుంచి పులి సరోత్తంరెడ్డి, పీఆర్టీయూ నుంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, టీపీ టీఆర్టీయూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, టీచర్ జాక్ పేరుతో ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదంతో సుందర్ రాజ్, టీఎస్ సీపీఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

**సర్వంసిద్ధం..**

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మొత్తం 12 జిల్లాల్లోని 91 మండలాల పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన 23 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలకు ప్రత్యేకంగా జంబో బాక్సులు వినియోగిస్తున్నారు. వీటిని ఇప్పటికే ఆయా కేంద్రాలకు తరలించారు.



సబ్ స్టేషన్ లో బ్రేకర్ ను ప్రారంభిస్తున్న ఎస్ఈ నరేష్

## విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు..

- విద్యుత్ శాఖ ఎస్ ఈ జె .నరేష్
- రూ. 9.23 లక్షలతో బ్రేకర్ ఏర్పాటు.

అక్షర దర్బార్, దోర్నకల్: విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ జె.నరేష్ అన్నారు. మండలంలోని ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్ వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్రేకర్ ను ఎస్ఈ నరేష్ మంగళవారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్న గూడూరు మండలం విస్సంపల్లి, తుమ్మల చెరువు తండా, మరిపెడ మండలం వీరారం, బోట్యతండ గ్రామాలకు ఒకటే బ్రేకర్ ఉండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడేది అన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడవలసి వచ్చిందన్నారు. వారి అభ్యర్థన మేరకు వీరారం గ్రామానికి రూ. 9.23 లక్షల నిధులు వెచ్చించి ప్రత్యేకంగా బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి ఈ ఇరు గ్రామాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం ఉండదని ఈ తెలిపారు. కార్యక్రమంలో కన్స్ట్రక్షన్ డి ఈ సునీత దేవి, తొర్రూర్ డి ఈ మధుసూదన్, మరిపెడ ఇంచార్జ్ ఏడిఈ, ఎల్లంపేట ఏఈ బి. అజయ్, ప్రొడక్షన్ ఏడీఈ లోకనాథ్ రెడ్డి, డిఈ విద్యాసాగర్, చిన్న గూడూరు ఏఈ నవ్య, ఎల్లంపేట సబ్ ఇంజనీర్ రుబీనా పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ ప్రచారం

అక్షర దర్బార్,తొర్రూరు : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ.. మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ నిరుద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, నాయకులు శేఖర్, విజయ్ కుమార్, నవీన్,శివ, సంతోష్ పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

- భక్తుల కోసం అధికారుల ఏర్పాట్లు
- ఉదయం నుంచే రుద్రాభిషేకాలు, కుంకుమ పూజలు

అక్షరదర్బార్, వరంగల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధాన ఆలయాలు విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి. హన్మకొండలోని చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, మడికొండలోని రామలింగేశ్వరాలయం, కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం, పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, పాలంపేటలోని రామప్ప ఆలయాల్లో బుధవారం ఉదయంనుంచే భక్తులు బారులుదీరనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు ఆలయాల్లో రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా రాత్రి శివపార్వతుల కల్యాణం కన్నులపండువగా నిర్వహించనున్నారు. ఈమేరకు అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



ముస్తాబైన శివాలయాలు



మద్యం, ఆటోను స్వాధీనం చేసుకున్న పోలీసులు

## ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

- మద్యం, పంచదార స్వాధీనం

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల దోర్నకల్ మండలంలోని ములకలపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఎక్సైజ్ శాఖ అధికారులు తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో దోర్నకల్ మండలం బొడ్రాయి తండాకు చెందిన తేజావత్ వెంకన్న, తేజావత్ సేవ్రీ ఖమ్మం నుంచి అక్రమంగా మద్యం, సారాయి తయారీకి పంచదార రవాణా చేస్తుండగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఆటో, 50 కేజీల పంచదార, రూ.ఐదువేల విలువగల మద్యాన్ని సీజ్ చేశారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్ కుమార్, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, హచ్యా నాయక్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన కోగిల అరవింద్ వ్యక్తి రైలు ప్రమాదానికి గురై రెండు కాళ్లు విరిగి దీనస్థితిలో ఉండగా, ఆయన కుటుంబాన్ని కోకిల బ్రదర్స్ పరామర్శించి రూ.పదివేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భిక్షపతి, సుధాకర్, అర్జున్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.





# పోడు డీల్ పై సర్కార్ సీరియస్

- అటవీశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన మంత్రులు
- పోడుకు సహకరిస్తామని రూ.7 లక్షల డీల్?
- డబ్బుల డీల్ ఆరోపణలపై ఆరా
- అటవీ శాఖలో చర్చనీయమైన ఆజాంనగర్ ఘటన

అక్షరదర్బార్, హనుమకొండ : అటవీశాఖలోని ఓ అధికారి పోడుదారులతో డీల్ కుదుర్చుకున్నారనే ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ముగ్గురు రాష్ట్ర మంత్రులు అటవీశాఖ ఉన్నతాధికారులతో ఆజంనగర్ పోడు డీల్ అంశంపై మాట్లాడినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామం వద్ద పోడుదారులపై అటవీశాఖ అధికారులు దాడి జరిపి కొట్టడం, అటవీశాఖ ఆజంనగర్ ఫారెస్ట్ రేంజ్ లో పని చేస్తున్న ఓ అధికారి పోడుకు సహకరించేందుకు తమతో రూ.7 లక్షలు డీల్ కుదుర్చుకున్నారని, రూ.5 లక్షలు తీసుకున్నారని, ఇంకా రావాల్సి ఉన్న మిగతా రూ.2 లక్షల కోసం తమపై దాడికి పాల్పడ్డారని పోడుదారులు ఆరోపించిన విషయం తెలిసిందే. పోడుదారుల ఆరోపణల్లో నిజం లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి పేర్కొన్నప్పటికీ తమతో రూ.ఏడు లక్షలు డీల్ కుదుర్చుకొని రూ.5 లక్షలు తీసుకున్నారని పోడుదారులు గట్టిగా చెప్తుండటంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు ఈ అంశంపై లోతుగా ఆరా తీస్తున్నారు. ప్రధానంగా పోడుదారులను అటవీ శాఖ అధికారులు కొట్టడాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అటవీశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆ తర్వాత నిజనిర్ధారణ కమిటీలు కూడా ఆజంనగర్ సందర్శించి బాధిత పోడుదారులను కలిసి జరిగిన సంఘటనపై మాట్లాడారు. ఈ క్రమంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు కూడా ఆజంనగర్ పోడు వ్యవహారం, పోడుదారులతో అటవీ శాఖలోని స్థానిక అధికారి ఒకరు పోడుకు సహకరిస్తామని రూ.7 లక్షల డీల్ కుదుర్చుకోవడం, రూ.ఐదు లక్షల తీసుకోవడం, మిగతా రూ.2 లక్షల కోసం దాడికి దిగారనే ఆరోపణలపై తాజాగా అటవీ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిసింది. ఈ డీల్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అటవీ శాఖలోని అధికారులతో ఈ శాఖ ఉన్నతాధికారులూ మాట్లాడినట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తానికి ఆజంనగర్ ఘటన అటవీ శాఖలో కలకలం రేపింది.

# చికెన్, గుడ్లు తినొచ్చు..

- జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదు
- వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు కలెక్టర్ సత్య శారద ఆదేశాలు

అక్షరదర్బార్, వరంగల్ : జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదని, వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డీఎఫ్ఓ అనుజ్ అగర్వాల్ తో కలసి జిల్లాలో బర్డ్ ఫ్లూపై వస్తున్న అపోహలు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. వరంగల్ జిల్లాలో 118 పౌల్ట్రీ ఫార్మ్స లలో సుమారు 16 లక్షల కోళ్ళు ఉన్నాయని, వీటిలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడం లేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కానందున ప్రజలందరూ చికెన్, కోడిగుడ్లను ఉడకబెట్టి నిరభ్యంతరంగా తినవచ్చన్నారు. కోళ్ల ఫారం రైతులు బయో సెక్యూరిటి పద్ధతులు పాటించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




# అంగన్ వాడీ కేంద్రాల్లో కలెక్టర్ ప్రావీణ్యా తనిఖీలు

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలోని వసతులు, చిన్నారులు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కోసం తయారుచేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందించిన స్టడీ మెటీరియల్ తనిఖీ చేశారు. చిన్నారులతో కలెక్టర్ సంభాషించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్లు, గర్భిణీలు బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలోని 220 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన పనులు తుది దశలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

# కరప్షన్ కు కేరాఫ్ గా తహసీల్దార్ ఆఫీస్!

- కొందరు రెవిన్యూ అధికారుల చేతివాటం... తాజాగా ఓ రైతు ఆత్మహత్య యత్నానికి కారణం
- పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణ
- గతంలో కార్యాలయం ఎదుట దళితుల నిరసన
- ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు



అక్షరదర్బార్, పరకాల: నూతనంగా ఏర్పడిన నడికూడ మండల తహసీల్దార్ కార్యాలయం నిత్యం ఏదో ఒక వివాదంతో తెరకెక్కుతుంది. నడికూడ మండలంలో 15 గ్రామ పంచాయతీలుండగా, తహసీల్దార్ కార్యాలయంలో ఎప్పుడూ ఏదో ఒక వివాదం తలెత్తుంది. తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని సేకరించాల్సి ఉండగా కేవలం దళితులకు ఇచ్చిన భూమిని మాత్రమే సేకరించి నిర్మించారని దళితులు ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా మరొకరి నుంచి కూడా సేకరించినట్లు పత్రాలు ఉన్నా వారి నుంచి సేకరించలేదని, వారికి రెవెన్యూ అధికారులు సపోర్ట్ చేస్తూ వారికి పట్టా చేశారని కొంత మంది దళితులు రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన సమయంలో ఆరోపించారు. ఆ తర్వాత కారణాలేమైనా దళితుల ఆందోళన సమిసిపోయింది. గతంలో వారసత్వ సర్టిఫికెట్ కోసం ఒక అధికారి డిజిటల్ మనీ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో స్క్రీన్ షాట్ వైరల్ అయింది .

**- సర్వేయర్ నిర్వాకంతో రైతు ఆత్మహత్యాయత్నం.**

నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన రైతు సర్వే కోసం కొంచెం సమయం ఇవ్వాలన్న వినకుండా సర్వేయర్ అత్యుత్సాహం ఆ రైతు ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో రైతు ఉన్నట్లు సమాచారం. హద్దులు ఏర్పాటు చేయడంలో తనకు రెవెన్యూ అధికారులు అన్యాయం చేస్తున్నారనే ఆవేదనతో రెవిన్యూ అధికారుల ముందే పురుగుల మందు తాగిన సంఘటన పరిశీలిస్తే రెవెన్యూ అధికారుల తీరు అవగతం అవుతుంది. రెవెన్యూ అధికారులు తమ భూమి పక్క వారి దగ్గర నుంచి డబ్బులు తీసుకొని వారికి తమ భూమి కట్టపెట్టాలని చూస్తున్నారని బాధిత రైతు భార్య పేర్కొంది. ఈ విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే సర్వేయర్ నడికూడ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని ఒక భూమిని సర్వే చేసి ఆ భూమికి సంబంధించిన సర్వే రిపోర్ట్ సంబంధిత వ్యక్తులకు ఇవ్వకుండా దాటవేస్తున్నారనే ఆరోపణ కూడా ఉంది. ఇంత జరుగుతున్నా బాధ్యత గల రెవెన్యూ అధికారులు పట్టించుకోపోవటం, కిందిస్థాయి అధికారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915